ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 29 సెప్టెంబరు, 2026 | పేజీలు :08

## మంద అనసూయ నేటి తరానికి ఆదర్శప్రాయురాలు




వివరాలు మెయిన్‌లో...

# ఆరు నెలల్లో లక్నవరం చెరువుకు దేవాదుల నీరు

### రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేస్తాం మంత్రి సీతక్క





**ప్రజాపక్షం/గోవిందరావుపేట/ములుగు:**లక్నవరం చెరువుకు రామ ప్ప నుంచి గ్రావిటీ కాలువ ద్వారా దేవాదుల నీటిని తరలిం చే ప్రతిపాదిత కాలువ పనులను సోమవారం లక్నవరం ఆ యకట్టు రైతులు పరిశీలించారు లక్నవరం రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన రైతులకు డిఇపి రవీందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు ప్రతిపాదిత గ్రావిటీ కాలువ సుమారు 6 కిలోమీటర్ల మేర ఉంటుందని ఇందుకోసం ప్రభుత్వం రూ.35కోట్లు మంజూరు చేసిందని తెలిపారు గతంలో సుమారు 120 ఎకరాల భూసేకరణ అవసరమని అంచనా వేయగా ప్రస్తుతం దానిని 80 ఎకరాలకు తగ్గించి భూసేకరణ చేపట్టనున్నట్లు వివరించారు అనంతరం రైతు సమన్వయ కమిటీ సభ్యులు ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క మాట్లాడుతూ రెండు నెలల్లో ఆరు నెలల్లో లక్నవరం చెరువులోకి నీరె చేరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా రైతు నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాచినేని సాంబశివరావు మాట్లాడుతూ లక్నవరం చెరువులోకి దేవాదుల నీరు వచ్చే వరకు రైతు సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు కార్యక్రమంలో రైతులు తీగల ఆదిరెడ్డి భూక్యదేవ గుండు రామస్వామి గొర్ల్యాల నర్సిరెడ్డి గూడూరు శ్రీనివాస రావు నిమ్మగడ్డ సతీష్ బండమీది అశోక్ పైడాకుల జగదీష్ బూరెడ్డి మధుసూదన్‌రెడ్డి చింతల లింగారెడ్డి మేడ సైదిరెడ్డి మట్టా వెంకటపాపిరెడ్డి శివారెడ్డి నరాల సమ్మిరెడ్డి కనిగంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు మంత్రి సీతక్క హామీ

జర్నలిస్టులు ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ములుగు నూతన కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి సీతక్కను ప్రింట్ మీడియా మిత్రులు కలిసి తమ సమస్యలను వివరించి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కృసి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించడంతో ఇళ్ల స్థలాల కోసం చాలాకాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల్లో ఆశాభావం వ్యక్తమైంది. ప్రింట్ మీడియా జ ర్నలిస్టులు బొమ్మన బోయిన పృథ్వీరాజ్, రామిడి కృష్ణారెడ్డి, గంద్రకోట విష్ణు, కొమురయ్య, జాలిగం శ్రీనివాస్, బిక్కనూరి సుమన్, రాజవర్ధన్, శంకర్, గంగాధర్‌రెడ్డి, నాగరాజు, పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి



### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విద్యార్థులు చదువు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన, షార్ట్ వీడియో, పాటల పోటీల్లో భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని కమ్మల ప్రజ్ఞ పాటల పోటీల్లో తృతీయ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజ్ఞను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజ్ఞ ఈ నెల 15న నిర్వహించిన మండల స్థాయి, 22న నిర్వహించిన జిల్లా స్థాయి పాటల పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యతో పాటు క్రీడలు, సంగీతం, కళలు వంటి అంశాల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన ప్రజ్ఞను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**తండ్రి నుంచి కళా వారసత్వం**

మలహర్‌రావు మండలం పాత రుద్రారం గ్రామానికి చెందిన కమ్మల లక్ష్మి, ప్రవీణ్‌కుమార్ దంపతుల కుమార్తె ప్రజ్ఞ ప్రస్తుతం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంసిపిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె తండ్రి ప్రవీణ్‌కుమార్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడిగా సేవలందిస్తున్నారు. తండ్రి నుంచి అందిన కళా వారసత్వంతో చిన్ననాటి నుంచే పాటలపై ఆసక్తి పెంచుకున్న ప్రజ్ఞ వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతోంది. ప్రజ్ఞ సాధించిన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం అభినందనలు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం: కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం షాపెల్లి, సూరారం గ్రామాలలో పలు అబివృద్ధి పనులను ప్రారంభించి, కొత్త ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో అవినీతికి పాల్పడలేదని, ఎవరి వద్ద రూపాయి తీసుకోలేదన్నారు. 2023లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత నియోజకవర్గానికి రూ.1600 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేయించానన్నారు. సూరారం షాపెల్లి, షాపెల్లి తమ్మడపల్లిజి ఓబులాపురం వరకు రోడ్డు మంజూరు చేయిస్తానని తెలిపారు. సూరారం చెరువుకు గోదావరి జలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, సర్పంచ్ సుభాష్, ప్రభాకర్, సర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీ పరిష్కారానికి చర్యలు: కలెక్టర్




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో, హనుమకొండ, పరకాల ఆర్‌డిఒ కార్యాలయాలు, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ రవి వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గురుకుల హాస్టల్స్, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కావలసిన ప్రతిపాదనలను సంక్షేమ శాఖల స్పెషల్ అధికారులు సత్వరమే అందజేయాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం పట్టభద్రులైన ఓటర్లు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎంఎస్ఎఫ్ పథకంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/లింగాలఘనపురం:** నేషనల్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ పథకంపై మండలం లోని సిరిపురం గ్రామంలోని గల రైతు వేదిక లో రైతులకు సోమవారం మండల వ్యవసా య అధికారి నజీరుద్దీన్ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ, ఎన్ఎమ్ ఎన్ఎఫ్ పథకం ద్వారా ప్రకృతి వ్యవసాయ విధానలు ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపా రు. రైతులకు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ధ్రువీకరణ ప్రక్రియ పాటించవలసిన నిబంధనలు, సర్టిఫికేషన్ ప్రాముఖ్యతపై ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇన్స్పెక్టర్ హరీష్ అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఎఇఓలు ప్రత్యూష, కృషి, సఖి కల్పన, రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం నేతల అరెస్టుపై ఖండన

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సహా పార్టీ నాయకులు జోగు ప్రకాశ్, శేఖర్, పల్లె లలితల అక్రమ అరెస్టును సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. మూడో విడుత ఇందిరమ్మ ఇళ్లకు నంబర్లు కేటాయించాలని, పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చేపట్టిన ఆందోళనలో నాయకులను అరెస్టు చేయడం దురదృష్టకరమని మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. అరెస్టు చేసిన జిల్లా నాయకత్వాన్ని వెంటనే విడదల చేయాలని, లేనిపక్షంలో బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు లక్ష్మి, కల్పన, కనకయ్య, రాములు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రేబిస్‌పై అవగాహన

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుక్క, పిల్లి తదితర జంతువులు కరిచినపుడు 24 గంటలలోగా రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని పీవో ఎన్సీడీ డా. హరికృష్ణ సూచించారు. గాయాన్ని వెంటనే సబ్బు నీటితో శుభ్రంగా కడగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. సిద్ధార్థరెడ్డి, వైద్యులు అనురాధ, రేవతి, ఎన్సీడీ కో ఆర్డినేటర్ , వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పోచన్నపేటలో భగత్‌సింగ్ జయంతి వేడుకలను మూడో వార్డు మెంబర్ నందిని మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగాలను స్మరించుకున్నారు. యువత భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట జనసేన పార్టీ నాయకులు మనోజ్‌కుమార్, రుత్విక్, వాస్విక్, భగత్ చంద్ర, విప్లవ్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల్లో ప్రతిభకు పదును

### 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హనుమకొండ జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.జిల్లా స్థాయి ఎంపికలు, పోటీల్లో భాగంగా వివిధ క్రీడాంశాల్లో సుమారు 2,000 మంది విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందనున్నారు.క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న క్రీడాకారులందరికీ భోజన వసతితో పాటు మంచినీటి సౌకర్యాన్ని ప్రత్యేకంగా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్,జిల్లా విద్యాశాఖ అధికారి గిరి రాజ్ గౌడ్,జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ప్రశాంత్, హనుమకొండ ఎస్జీఎఫఐ ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసుదేవరావు, అండర్19 ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఏ. ప్రభాకర్ రెడ్డి, మల్యాల దేవేందర్, పెటా టి ఎస్ సెక్రెటరీ కిషన్ నాయక్, దశ్రునాయక్, శ్యాం ప్రసాద్, టి. రాముడు, ఎస్. పార్థసారథి, మల్లారెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణలో ఘనంగా స్టూడెంట్ – లెడ్ –కాన్ఫరెన్స్

### ముఖ్యఅతిథిగా డిప్యూటీ జనరల్ మేనేజర్ సిరాజ్ రిజ్వానా ఇమ్రాన్



**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** హనుమకొండ జిల్లాలో ఉన్న నక్కలగుట్ట నారాయణ స్కూల్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు ప్రిన్సిపల్ ఎం రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆర్ ఎస్ డి సంగీత, ముఖ్య అతిథిగా నారాయణ విద్య సంస్థల(స్కూల్ విభాగం )డిప్యూటీ జనరల్ మేనేజర్ సిరాజుల రిజ్వానా ఇమ్రాన్, హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిఎం మాట్లాడుతూ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే,ఈ కార్యక్రమం విద్యార్థుల నేతృత్వంలో జరిగే సమావేశంగా పిలుస్తారన్నారు. అదేవిధంగా విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు స్వయంగా వివరించడం జరుగుతుందన్నారు. విద్యార్థులలో కమ్యూనికేషన్, ప్రజెంటేషన్ నైపుణ్యాలను పెంపొందించుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు తమ అభ్యాసం పై పూర్తి ఆత్మవిశ్వాసాన్ని బాధ్యతను కల్పిస్తుందని అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎం రాజశేఖర్ మాట్లాడుతూ... విద్యార్థుల తమ అభ్యాసాన్ని ప్రదర్శించే తీరును పూర్తిగా తల్లిదండ్రులు గమనించవచ్చు అన్నారు. రానున్న రోజుల్లో కొత్త కొత్త నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఎంతగానో పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ డి సంగీత, ప్రిన్సిపాల్ ఎం రాజశేఖర్, ఈ కిడ్స్ కోఆర్డినేటర్స్ శిరీష, చాంప్స్ కోఆర్డినేటర్ శ్యామల, హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కరుణశ్రీ, ఉపాధ్యాయులు జ్యోతి, గౌతమి, సరిత, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యోత్స్నకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**ప్రజాపక్షం/నడికూడ :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గురు వందనం' కార్యక్రమం అత్యంత వైభవంగా హనుమకొండ ఏబీవీపీ భవన్ లో నిర్వహించారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని, విద్యా బోధనలో విశేష సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను గౌరవించుకోవడం అభినందనీయమని తపస్ జిల్లా అధ్యక్షులు బత్తిని వీరస్వామి,ప్రధాన కార్యదర్శి మూల రామ కృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో ఉత్తమ సేవలు అందించిన నిగ్గుల శ్రీదేవి ఎస్జిటి ఎంపీపీఎస్ నార్లాపూర్, కసుబోజుల కవిత యుపిఎస్ పులిగిల్ల,జ్యోత్స్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడికూడ,సాంబరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌకొండ లకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేశారు. తపస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వీరస్వామి,మూల రామ కృష్ణ ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా వీరు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి,సమాజ శ్రేయస్సుకు ఉపాధ్యాయులు పడుతున్న శ్రమకు గుర్తింపుగానే ఈ అవార్డులను అందజేశామని తెలిపారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న శ్రీదేవి, కవిత,జ్యోత్స్న,రాంబాబులను ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర బాధ్యులు సంఘం శ్రీనివాస్,మాచర్ల బిక్షపతి,మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు,పిఆర్టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు లలిత శ్రీహరి, నడికూడ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోడెం రాజేందర్ బాబు,అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు.

## కుంకుమేశ్వర ఆలయ చైర్మన్‌గా రాజేశ్వరరావు

**ప్రజాపక్షం/పరకాల :**పరకాల పట్టణంలోని కుంకుమేశ్వ రస్వామి ఆలయ చైర్మన్‌గా కొలుగూరి రాజేశ్వరరావు రెండవసారి బాధ్యతలు స్వీకరించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆశీస్సులతో పదవి దక్కిన సందర్భంగా రాజేశ్వరరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు తోట రవి, రంగు సరోజన, కందుకూరి శ్రీధర్, గౌరిశెట్టి నవీన్, ప్రజాపత్ సావల్‌రామ్, గోవింద సత్యనారాయణ తదితరులు ఎమ్మెల్యేను సోమవారం ఆయన ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.గత రెండేళ్లుగా చైర్మన్‌గా కొనసాగిన రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలయంలో మహారుద్రయాగం, హిందూ సమ్మేళనం, కార్తీక మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వీటితో పాటు పరకాల ఆలయానికి సంబంధించిన నాలుగు ఎకరాల 11 గుంటల భూమిని ఆలయానికి చెందేలా చేయడంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కృషి చేసినట్లు రాజేశ్వరరావు తెలిపారు. రాజేశ్వరరావు మరోసారి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కార్తీక మాస ఉత్సవాలకు కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతిని పరకాలకు ఆహ్వానించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి

**ప్రజాపక్షం/జనగామ :** ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు దృష్టి సారించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మేయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ బోన్సా లేంతో కలిసి విజ్ఞప్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన 371 విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరించడం వలన ప్రజలకు న్యాయం చేసిన వారం అవుతామన్నారు. బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన బండి వనజ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేశారు. లింగాలఘనపురం మండలం వడిచెర్ల గ్రామానికి చెందిన బొల్ల అనసూర్య తనది పేద కుటుంబం అని ఇళ్ల శిధిలావస్థలో ఉన్నందున ఇళ్ల మంజూరు చేయాలని కోరారు. జనగామ మండలం సిద్దెంకి గ్రామానికి చెందిన నీలగిరి బిక్షపతి తనరెండు ఎకరాల ఐదుగుంటల భూమిని అన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజావాణిలో డిఆర్‌డిఓ భాస్కర్, జనగామ మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌రెడ్డి, సిపిఓ చిన కోట్యానాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులు, సంఘం అభివృద్ధి కోసం సమష్టి కృషి : డిఎంఒ

**ప్రజాపక్షం/ కమలాపూర్:** చేనేత కార్మికుల కోసం సంఘం, అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని డిఎంఒ బొట్టు వెంకటేశ్వర్లు అన్నారు. కమలాపూర్ చేనేత సహకార సంఘం 76వ వార్షిక 72వ మహాసభ సంఘం అధ్యక్షులు బైరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి చేనేత కార్మికులుపెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రభుత్వంతో మాట్లాడి మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. సంఘం అధ్యక్షులు బైరి జనార్ధన్ మాట్లాడుతూ... గతంలో కంటే సంఘం అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు డైరెక్టర్లు, కార్మికుల సహకారంతో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, డివో మొహిద్దీన్, సంఘం ఉపాధ్యక్షుడుఖ్యాతం రవిందర్, కోశాధికారి నిండు రాంబాబు, సంఘం మేనేజర్ దామోదర్, డైరెక్టర్లు సారంగం, బైరి సహదేవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులురవీందర్, కార్మికులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికపై శిక్షణ

**ప్రజాపక్షం/ఖానాపురం:** గ్రామాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను ప్రణాళికబద్దంగా రూపొందించేందుకు గ్రామ పంచాయతీ ప్రణాళిక(వీజీపీపీ)పై ఖానాపురం మండల కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో గ్రామాల్లో చేపట్టాల్సిన పనులతో పాటు వివి గ్రామీణ ఉపాధి పథకం కింత ప్రతిపాదించాల్సిన 375 రకాల పనులపై సిబ్బంది, ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లోని అవసరాలను గుర్తించి, వాటికి ప్రాధాన్యత క్రమాన్ని నిర్ణయించి అభివృద్ధి ప్రణాళికలో పనులను పొందుపరచాలని సూచించారు. అనంతరం సర్పంచ్‌లతో కలిసి జలశిరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అద్వైత, ఎంపిఓ, ఏపిఓ, ఈసి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో బయటపడిన డెబ్బై ఏళ్ల హద్దు రాయి

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని అర్వపల్లి గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు సర్వేయర్ల ఆధ్వర్యంలో భూ రీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణా మాట్లాడుతూ సర్వే పనులు కొనసాగుతున్న సమయంలో సుమారు డెబ్బై సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పురాతన హద్దు రాయి అధికారుల దృష్టికి రావడంతో దీంతో ఆ హద్దు రాయిని కీలక మన్నారు. హద్దు రాయి ఆధారంగా తీసుకుని గ్రామానికి సంబంధించిన భూ హద్దులను నిర్ధారించే ప్రక్రియను చేపట్టినట్లు తహసిల్దార్ ముప్పు కృష్ణా తెలిపారు. పాత హద్దు రాయి కొత్త సర్వేకు బలమైన ఆధారం ముందుగా గ్రామానికి సంబంధించిన హద్దులను నిర్ణయించి, అనంతరం భూ రీ సర్వే ప్రక్రియను కొనసాగించారు. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన హద్దు రాయి గుర్తించడం స్థానికంగా ఆసక్తిని కలిగించింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, జిపిఓలు, మండల సర్వేయర్లు మల్లయ్య , శ్రీకాంత్ పాల్గొని భూ వివరాలను పరిశీలించారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** విద్యార్థులు భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యాసంస్థల్లోని సమస్యలపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ పిలుపునిచ్చారు. జనగామలోని ఎస్ఎస్‌వి ఒకేషనల్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుల చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గించే ప్రతిపాధనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాత్విక్ రెడ్డి, నాయకులు జగన్, రమేష్, రంజిత్, సాయి,రాజు,మనోజ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు

**ప్రజాపక్షం/కాటారం;**మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబందించిన 15 అధికారులు హజరు కాగా ప్రజల నుండి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.విటిలో రెవెన్యూ శాఖకు సంబందించి రెండు ,గిరిజన సంక్షేమ శాఖకు సంబందించి ఒకటి,పంచాయితిరాజ్ శాఖకు సంబందించి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు.ప్రజల నుంచి స్వీకరించిన రదఖాస్తులను పరిశీలించి సంబందిత శాఖల అధికారులకు పంపించి సమస్యల పరిశ్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎఇం పిడిఓ బాబు,తహసీల్దార్ నాగరాజు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లు

బిజెపి నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో నిరుపేద కుటుంబానికి చెందిన అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని బిజెపి నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎంపిడిఒ బి బద్రు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మండలంలో అక్రమాలు జరిగాయి. రెండవ విడతలో అలాంటి వాటికీ శరమగీతం పాడాలి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిరుపేదలను గుర్తించి ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగలరు భూములు వాహనాలు భవనాలు ఉన్నవాళ్లకు కాకుండా నిజమైన పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని లేనియెడల బిజెపి అధ్యర్యంలో పేదల తరుపున పోరాటాలకు సిద్ధం అని బిజెపి నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిజెపి మండల మహిళా మోర్చా నాయకురాలు ఎర్రావుల నర్సమ్మ, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మధుసూదన్, బిజెపి మీడియా ఇన్‌చార్జి ఎంబటి నవీన్ పాల్గొన్నారు.

# నిర్ధేశిత గడువులోగా ప్రజా సమస్యల పరిష్కారం

బల్దియా కమిషనర్ టి వెంకన్న



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజల నుండి స్వీకరించే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో పరిశీలించి, నిర్ధేశిత గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుడి 92 దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత విభాగాలకు బదలాయించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, అనవసర జాప్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం గత వారం ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల విభాగాల వారీగా పరిష్కార స్థితిగతులను కమిషనర్ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడంతో పాటు, చేపట్టిన చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పౌరులకు అందించే ప్రతి సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను కేవలం దరఖాస్తులుగా కాకుండా, వాటి వెనుక ఉన్న సమస్యకు పరిష్కారం అందించే బాధ్యతగా అధికారులు భావించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు టౌన్ ప్లానిగ్ 36, ఇంజనీరింగ్ 34, ఆరోగ్యం, పారిశుధ్యం 09, రెవెన్యూ 11, నీటి సరఫరా 02, మొత్తం 92 వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటిండెంట్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిఎఫ్ఓ శంకర్‌లింగం, సిహెచ్ఓ లక్ష్మారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, పన్నుల అధికారి రామకృష్ణతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుల అనుభవాలు జిల్లా అభివృద్ధికి దోహదం

కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** వయోవృద్ధుల అనుభవాలు, సలహాలు జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్, అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి, సౌకర్యాలు, రోజువారీ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 1 వరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 60 ఏళ్లు పైబడిన వయోవృద్ధుల అనుభవాలు, సలహాలను జిల్లా అభివృద్ధిలో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వయోవృద్ధులు సంరక్షణలో పిల్లలు లేదా ఇతరుల నుంచి వేధింపులు, సమస్యలు ఎదుర్కొంటే వయోవృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం ఆర్డీవోను ఆశ్రయించి దరఖాస్తు చేసుకోవచ్చని, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర సేవల కోసం వయోవృద్ధులు 14567 కంట్రోల్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీపీఆర్వో శ్రీనివాస్, సైబర్ సెల్ ఎస్సై, మున్సిపల్ కౌన్సిలర్ శారద, కోఆప్షన్ సభ్యురాలు రేణుక, డే కేర్ సెంటర్ కోఆర్డినేటర్ సంజీవరావు సీనియర్ సిటిజన్లు తదితరులు పాల్గొన్నారు.

# సహకార గ్రామీణ పరపతి సంఘం 70వ వార్షికోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ కు చెందిన ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మరియు మార్కెటింగ్ సొసైటీ 70వ వార్షికోత్సవ మహాసభ సోమవారం నాడు సంఘ పార్బైల్డ్ మిల్లు వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. 70వ వార్షిక నివేదికను సంఘ సభ్యులకు చదివి వినిపించడం జరిగింది. అంతేకాకుండా ముల్కనూర్ సహకార సంఘం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యులు 7464 మంది 144 మంది ఉద్యోగస్తులు ఉన్నారన్నారు. దాదాపుగా 6000 మంది సభ్యులు వార్షికోత్సవానికి హాజరు కావడం జరిగింది. ముల్కనూర్ రైస్ ఆర్ ఎన్ ఆర్ బి పి టి డిమాండ్కు అమ్మడం జరిగిందని ముల్కనూర్ సీడ్ కు తెలంగాణలో కాకుండా వివిధ రాష్ట్రాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాలసీకి అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సహించు ఉద్దేశంతో సభ్యులకు ఆధునిక బద్దులు వేషం చేయడానికి వీలుగా ఆధునిక యంత్ర వ్యవసాయ పరికరాలను రాయితీ ధరల్లో ఖరీదు చేయడానికి రుణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఎరువులు , క్రిమిసంహారక మందులలో 28 వేల బస్తాలను తీసుకురాగా 200 నుండి 800 వరకు లాభం అర్జించినట్లు పేర్కొన్నారు.

# భగత్ సింగ్ జయంతి వేడుకలు




**ప్రజాపక్షం/ వరంగల్:** విప్లవ వీరుడు, భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో చిరస్మరణీయుడు భగత్ సింగ్ అని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నాఅన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకోని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రమశక్తి అవార్డు గ్రహీత కొండ రాజు, ఆడెపు శంకర్, నీలం వినీత్, మాలివిజయ్, గూడెపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో...**

షహీద్ భగత్ సింగ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి అన్నారు. వరంగల్ పట్టణంలోని రంగశాయిపేటలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్టీఏ జంక్షన్ వద్ద షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండి యాకూబ్, ఎండి నజీర్, బర్ల రవి, సోగ్గాల కుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం సేవలకు మల్లయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘంలో ఉత్తమ సేవలందించిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్యను ఘనంగా సన్మానించారు. సంఘం ఆవిర్బవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన 50వ స్వర్ణోత్సవ సభలో సత్యశోధక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు బి చెన్నయ్య చేతుల మీదుగా శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మదుపాక ఎల్లయ్య మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లా గ్రామాల్లో చైతన్య కల్పించడంలో మల్లయ్య కృషి చేస్తున్నారని అన్నారు. దళితులు, మహిళలు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పెట్ల వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి బి అరుణ్‌కుమార్, భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య, ఘనపూర్ మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, టేకుమట్ల కన్వీనర్ మారపెల్లి కొంరయ్య, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామేల్, తదితరులు పాల్గొన్నారు.

# పరశురాంపల్లి గ్రామ తరలింపునకు సర్కార్ సానుకూల స్పందన

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలం పరుశురాంపల్లి గ్రామ తరలింపు అంశంపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సానుకూలంగా స్పందించినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణరావు తెలిపారు. పరశురాంపల్లి గ్రామ రైతులు ఓసి 3లో సాగుభూములు కోల్పోతున్నారని, బ్లాస్టింగ్ కారణంగా ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొంటూ సోమవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో ఎమ్మెల్యేసత్యనారాయణరావు ఆధ్వర్యంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకుని తరలింపు అంశంపై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి భాస్కర్‌రావు, నాయకులు చింతిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారి బాబు యాదవ్, పలకల రాంరెడ్డి, పెంట రవీందర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ ఉడత రవి, ఎర్రం సదానందం, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనుల గ్రామాలను అభివృద్ధి చెయ్యాలి

**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు ఏజెన్సీ ఐదవ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజనుల విద్య, వైద్యం, గ్రామాల అభివృద్ధి, ఉపాధి గిరిజన చట్టాల పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం ఏటురునాగరం ఐటీడీఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో కు వినతిపత్రం ఇచ్చిన ఆదివాసి ప్ర జాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజనులు అనేక సంవత్సరాలుగా విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, తాగునీరు, పాఠశాలలు ఇతర మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కులు గిరిజన సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని క్రింది సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాము. ఏజెన్సీ గ్రామాల్లో పాఠశాలలు లేని చోట అవసరమైన పాఠశాల భవనాలను నిర్మించి, విద్యార్థులకు తగిన విద్యా సదుపాయాలు కల్పించాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి, గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చూడాలి. గిరిజన విద్యార్థులకు హాస్టళ్లు, వసతి, పుస్తకాలు, యూనిఫాం ఇతర విద్యా సదుపాయాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి. గర్భిణీలు, చిన్నపిల్లలు వృద్ధులకు గ్రామస్థాయిలో వైద్య సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రభు గిరిజన గ్రామాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామస్థాయిలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుని, వర్తించే చోట గ్రామసభ పెసా నిబంధనలను పాటించేలా చూడాలి. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పొలెబోయిన ఆదినారాయణ జేఏసీ ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు ఆదివాసీ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## నేటి యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేటి యువత భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. భూపాలపల్లి భారత విద్యార్థి ఫడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ, నేటి యువత భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కార్తిక్ అఖిల్, అజయ్, విష్ణు, సంఘమిత్ర కాలేజీ కమిటీ సభ్యులు సాయి కృష్ణ, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను గడువులోపు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 81 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యంగా పరిగణించి, సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫామ్‌హౌస్‌లో కాదు.. ప్రజల గుండెల్లో ఉన్నారు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** కెసిఆర్ ఫామ్ హౌస్ లో కాదు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నాడని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఆనంద్ థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న ది ప్యారడైజ్ సినిమాను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. అంటూ ప్రేక్షకులు, అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ, కేసీఆర్ ఫామ్ హౌస్‌లో లేరు,ప్రజల గుండెల్లో ఉన్నారు. కేసీఆర్ పై ప్రజలకు, తెలంగాణ సమాజానికి ఉన్న అభిమానం ఏ స్థాయిలో ఉందో థియేటర్‌లో వినిపించిన కేరింతలే చెబుతున్నాయన్నారు. కేసీఆర్ పాత్ర తెరపై కనిపించినప్పుడు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన చూస్తే ఆయన పట్ల ప్రజల్లో ఉన్న అనుబంధం, అభిమానం, ఈ మూడేండ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఏర్పడ్డ అవిశ్వాసం మరోసారి స్పష్టంగా తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ విద్యతో చిన్నారులకు బంగారు భవిష్యత్తు



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో 2026–27 విద్యా సంవత్సరం నుండి ప్రీ ప్రైమరీ విద్యను ప్రారంభించారు.ప్రీ ప్రైమరీలో చేరిన చిన్నారులకు పాఠశాల ఆధ్వర్యంలో వర్క్ బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చర్లపల్లి గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్ చిన్నారులకు వర్క్‌బుక్స్ అందజేస్తూ,మాట్లాడుతూ చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రీ ప్రైమరీ విద్య ఎంతో ఉపయోగకరమని చిన్న వయసులోనే పిల్లల్లో చదువు పట్ల ఆసక్తి, సృజనాత్మకత,ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రీ ప్రైమరీ విద్య దోహదపడుతుందని ఆటలు,పాటలు, కథలు,చిత్రలేఖనం,రంగులు, అంకెలు తదితర కార్యకలాపాల ద్వారా పిల్లలకు ఆనందదాయకమైన వాతావరణంలో విద్య అందించడం అభినందనీయమని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ, ప్రీ ప్రైమరీ విద్య ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యకు బలమైన పునాది ఏర్పడుతుందని పిల్లల వయస్సుకు అనుగుణంగా ఆటపాటలు, కథలు, పాటలు, రైమ్స్, డ్రాయింగ్,క్రాఫ్ట్,రంగులు, ఆకారాలు,సంఖ్యలు తదితర అంశాలను సరదాగా నేర్పిస్తున్నామని వర్క్‌బుక్స్ ద్వారా పిల్లల్లో రాయడం,గుర్తించడం, ఆలోచించడం వంటి ప్రాథమిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.“మన ఊరి బడి – మన పిల్లల భవిష్యత్తు” అనే ఆలోచనతో ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ తెలిపారు.తల్లిదండ్రులు ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన పెంచుకుని తమ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా,కంచ రాజు కుమార్,ప్రీ ప్రైమరీ టీచర్ బండి శ్వేత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి చాడ తిరుపతిరెడ్డి సస్పెన్షన్



**ప్రజాపక్షం/నడికూడ :** కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీ నిర్ణయాలు,క్రమశిక్షణకు కట్టుబడి పనిచేయాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు అన్నారు.పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.నడికూడ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ,స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.చర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఓటమికి చాడ తిరుపతిరెడ్డి కారణమయ్యారని, ఆయనపై చర్యలు తీసుకునేందుకు తమ వద్ద పూర్తి సమాచారం, ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు.పార్టీలో గౌరవప్రదమైన హోదాల్లో ఉన్న నాయకులను దుర్భాషలాడటం,పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు.పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని మరో రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు నాయకులపై కూడా ఫిర్యాదులు,నివేదికలు పార్టీ అధిష్ఠానానికి అందాయని,వాటిపై పరిశీలన అనంతరం త్వరలోనే చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి విధేయులుగా పనిచేయాలని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ ప్రెస్ మీట్ లో మండల సమన్వయ కమిటీ సభ్యులు మల్లారెడ్డి, కల్పనాదేవి,రవీందర్ యాదవ్, సమ్మయ్య, సదానందం,నడికూడ సర్పంచ్ కుడ్ల మలహల్ రావు,ఉపసర్పంచ్ సంపత్,నారాయణ,సురేష్,అనిల్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులతో గౌడ సంఘం భేటీ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సీఐ, ఎస్ఐ లను, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో చల్లగరిగ గ్రామానికి చెందిన నూతన గౌడ సంఘం అధ్యక్షులు పోశాల కృష్ణమూర్తి గౌడ్, ఏరుకొండ రాజేందర్ గౌడ్ లు, గౌడ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎక్సైజ్ అధికారులకు గౌడ సంఘం నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం గౌడ సంఘానికి సంబంధించిన పలు అంశాలతో పాటు సంఘం సభ్యుల సంక్షేమం, సమాజ అభివృద్ధి, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. గౌడ సంఘం ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ, గౌడ కులస్తుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పోశాల రమేష్ గౌడ్, మూల తిరుపతి గౌడ్, ఏరుకొండ రాజు , సహదేవ్ గౌడ్, ఏరుకొండ చిన్నరాజు పాల్గొన్నారు.

# 50 ఏళ్ళు దాటిన గొర్రెల కాపరులకు పెన్షన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** గొర్రె కాపరులు సమాజానికి పౌష్టికమైన ఆహారాన్ని అందిచేందుకు రోజుకు 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం నడుస్తూ గొర్రెలను కాస్తూ చాలీచాలని ఆర్థిక స్తోమతతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, వారికి ప్రభుత్వం రూ. 5వేలు పెన్షన్ సదుపాయాన్ని కల్పించాలని కమలాపూర్ మండల అభివృద్ధి అధికారి గుండె బాబు కి ఆ సంఘం కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ... గొర్రె, మేకల పెంపకం దారులు కాలినడక చేయడం వల్ల వారి మోకాలు అరిగి చికిత్స చేయించుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పద్మశాలి, గౌడ కులస్థులకు ఏ విధంగానైతే 50 సంవత్సరాలు దాటితే పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారో అదే విధంగా యాదవులకు రూ. 5 వేల పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాల్వ కుమారస్వామి, కొడారి సంతోష్, ఎల్లబోయిన రాజకోటి, కోడారి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎండీ ఖలీం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎండీ ఖలీంను నియమించింది. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సోమవారం ఖలీంకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎండీ ఖలీం మాట్లాడుతూ, తనపై నమ్మకంతో కీలక బాధ్యతను అప్పగించిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు సుఫీ, పార్టీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఖలీం నియామకం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పీటిసి మల్లప్ప, మాజీ ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు ముశెట్టి కిష్టయ్య, రవీందర్, శ్రీనివాస్, నాని తదితరులు ఉన్నారు.

## రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడిగా ఇ.వి శ్రీనివాస్ ఎన్నిక



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యునిగా ఇ.వి. శ్రీనివాస్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్యాట్రన్స్, వైస్ ప్యాట్రన్స్, లైఫ్ మెంబర్స్, లైఫ్ అసోసియేట్ మెంబర్ లు, శ్రేయోభిలాషులు, వాలంటీర్లు, రెడ్ క్రాస్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఎన్నిక తనకు లభించిన గౌరవంతో పాటు మరింత బాధ్యతను కూడా పెంచిందని ఆయన పేర్కొన్నారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు, అవసరంలో ఉన్న ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రక్తదానం, విపత్తు సహాయం, ఆరోగ్య సేవలు, తలసేమియా బాధితులకు సహాయం, యువత, వాలంటీర్ సేవలను మరింత విస్తృతం చేయడానికి సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.“ఏకగ్రీవంగా నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, సేవే లక్ష్యంగా పారదర్శకత, సమన్వయం, అంకితభావంతో పనిచేస్తాను” అని ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు.

## మత్తు వద్దు... ఆరోగ్యకరమైన సమాజమే లక్ష్యం

**ప్రజాపక్షం/కమలాపూర్ :** కమలాపూర్ లోని ఎంజెపి బాలికల పాఠశాలలో నషా ముక్త్ యువ వికసిత్ భారత్ వికసిత్ సంకల్ప్ అభియాన్ లో భాగంగా మత్తు పదార్థాలు, డ్రగ్స్ ఇతర హానికరమైన పదార్థాల వినియోగం వల్ల అనేక అనర్థాలు కలిగే అవకాశం ఉందని మత్తు పదార్థాల వినియోగాన్ని మాని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమలాపూర్ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగరాజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ... మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, ఆరోగ్యం, విద్య, కుటుంబ సంబంధాలు, భవిష్యత్తు పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని సూచించారు. డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతో పాటు తమ తోటి విద్యార్థులకు, సమాజంలో అవగాహన కల్పించాలని కోరారు. డ్రగ్స్‌కు నో చెప్పండి ఆరోగ్యంగా ఉండండి, సురక్షితంగా ఉండండి.. అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు ప్ర తిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు బాబు, రాము, ప్రబాకర్, ఎంజెపి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సౌజన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు లెక్క లేదా?



### ఆదరణ లేని ప్రజావాణి - 18 శాఖలకు గాను 5 శాఖల అధికారులే హాజరు ఒక్క వినతి కూడా రాలేని వైనం అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమం అల్లాదుర్గం మండలంలో పూర్తిగా నిర్వీర్యమైంది. కలెక్టర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ అధికారులు డుమ్మా కొడుతుండటంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించాలి. నిబంధనల ప్రకారం మండలంలోని 18 శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల నుండి వినతులు స్వీకరించి, వాటిని పరిష్కరించాలి. కానీ సోమవారం జరిగిన ప్రజావాణికి కేవలం 5 మంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. మిగతా 13 మంది అధికారులు గైర్హాజరయ్యారు.హాజరైన వారిలో ఎంపీడీఓ వేదప్రకాశ్ రెడ్డి,తహసీల్దార్ మల్లయ్య,సీడీపీఓ పద్మలతహెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారి సుదర్శన్,ఐకేపీ ఏపీఎం రుక్మిణి ఉన్నారు.ఫలితంగా సోమవారం జరిగిన ప్రజావాణిలో ఒక్క వినతి కూడా నమోదు కాలేదు. గతంలో ప్రతి ప్రజావాణికి 10 నుండి 20 వినతులు వచ్చేవి. కానీ అధికారులు రాకపోవడం, వచ్చిన వినతులకు పరిష్కారం చూపకపోవడంతో ప్రజలు ప్రజావాణిపై నమ్మకాన్ని కోల్పోతున్నారు.ప్రతి సోమవారం ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఉన్న గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం యొక్క మంచి ఉద్దేశాన్ని అధికారులు నీరుగారుస్తున్నారని, ఇలాగే కొనసాగితే ప్రజావాణి అనే కార్యక్రమమే అపహాస్యం పాలవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సేవే నిజమైన మహాదానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కీర్తి శేషులు ఆటో చోటు కూతురు వివాహానికి



తనవంతు సహాయంగా తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా సహకారంతో సర్పంచ్ సింగాయపల్లి నారాయణరావు చేతులమీదుగా రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, గొల్ల లచ్చులు, గౌస్, బురాన్, మణికుమార్‌గౌడ్, ప్రవీన్‌కుమార్, పట్నం రాహుల్, ఆఫీద్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఒకే దరఖాస్తు

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. అయితే ఈ ప్రజావాణి కార్యక్రమానికి ఒకే ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి దీపిక, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు సన్మానం

**ప్రజాపక్షం / మెదక్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా



అంగన్ మిలాన్ కార్యక్రమాన్ని పట్లోళ్ల మల్లిక అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయమ్మలు, ఆశా కార్యకర్తలను ఘనంగా సన్మానించారు.పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు విద్య, ఆటపాటలతో పాటు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్న ఆశా కార్యకర్తల సేవలను కొనియాడారు.కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, కౌన్సిలర్ పబ్బ రాజమణి లక్ష్మణ్, సర్పంచ్. వీణ,సౌజన్య, ఎంఎల్ఎన్ రెడ్డి, సన్నీ, చైతన్య, శేఖర్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టు మరమ్మతు పనులు వెంటనే పూర్తి

### సింగూరు జల సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం డిమాండ్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సింగూరు జల సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం ప్రభుత్వాన్ని కోరారు.సింగూర్ ప్రాజెక్టు మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం 16.085 కోట్లు మంజూరు చేయగా ఇప్పటివరకు కాంట్రాక్టర్ 20% మేరకే పనులు పూర్తి చేశారని మిగతా పనులపై ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారని పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో పనులు జరగడంలేదని అధికారులు సమాచారం ఇస్తున్నారని ఇట్టి పనులు ఒప్పంద నిబంధన అమలుపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. అలాగే సింగూర్ ఎర్త్ డ్యాం తక్షణ సాంకేతిక, భద్రత తనిఖీ నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పనుల నత్తనడకపై విచారణ జరపాలని, ఇప్పటికే జరిగిన పనులపై నాణ్యత ప్రమాణాలు అధికారులు తనిఖీ నిర్వహించాలని పేర్కొన్నారు. మిగిలిన పనులకు కాల పరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం సమర్పించినట్లు తెలియజేశారు డ్యామ్ సేఫ్టీ అథారిటీ, ఇంజనీర్ చీఫ్, జిల్లా కలెక్టర్ కు దీనిపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

# చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామ చేయాలి

### డిమాండ్ చేస్తూ కదం తొక్కిన కాంగ్రెస్‌శ్రేణులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** చీఫ్ ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డిలో కాంగ్రెస్ శ్రేణులు కదం తొక్కాయి. ఈ సందర్భంగా బారీర్యాలీ నిర్వహించి అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని మెదక్ ఎంపి సురేష్ షెట్కర్ ఆరోపించారు. అనంతరం నిర్వహించిన సబలో ఎంపీ సురేష్ షెట్కర్ ,డీసిసి అద్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ డిసిసి అద్యక్షురాలు, నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

**ఓట్ చోరిపై దేశవ్యాప్తంగాకాంగ్రెస్ పోరాటం ..సురేష్ షెట్కర్**

ఎంపి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ ఓట్ చోరి అంశపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్‌ల ధర్నాలు అందోళనలు నిర్వహించనప్పటికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ కార్యక్రమాలను భారీగా ఓట్లను తొలగించి బీజేపి అదికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాంలోనూ ఎస్ ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియపై అప్రమత్తంగా ఉందన్నారు.

**అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు... నిర్మలాజగ్గారెడ్డి**

మాజీ డిసిసి అద్యక్షరాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు అభ్యంతరాలు ,నోటీసులు రావడం అందోళన కలిగిస్తోందని ముఖ్యంగా మైనార్టీలు ఎస్సీలు పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన భాద్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు. ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తూ నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి సైతం నోటీసులు రావడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్ర స్థాయిలో బూత్‌లెవల్ వారీగా పరిశీలిస్తే ఓటర్లకు నోటీసులు రావడం వివిధ రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని కోరడం వంటి అంశాలు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు.

**బూత్‌స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి... చంద్రశేఖర్‌రెడి**

డీసీసీ అద్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందన్నారు. ప్రతి బూత్ లో ఓటర్ల వివరాలను పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు, కాటా సుధారాణి, సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున్న పాల్గొన్నారు.

# ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి ఆరు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ప్రీతిరెడ్డి వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 14 మంది వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వచ్చిన మొత్తం ఆరు వినతులలో నాలుగు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, మిగిలిన రెండు పంచాయతీరాజ్ శాఖకు చెందినవని స్పష్టం చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించి, త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగొట్టిముక్లలో ఇడుపు కాగితం షూటింగ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామంలోని ఉమా సంఘమేశ్వర ఆలయ పరిసరాలలో ఇడుపు కాగితం సినిమా షూటింగ్ జరిగింది. డైరెక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హీరో ప్రియదర్శి, హీరోయిన్ నాగదుర్గ నటిస్తున్నారు. ఈ షూటింగ్‌లో బిత్తిరిసత్తి, వినోద్ బాల, బలం ఫేం మైమ్ మధు, సురభి ప్రభావతి, వి6 సుజాత, ప్రొడక్షన్ టీం వర్మ, సీతారాం, అయ్యప్పతో పాటు ప్రొడక్షన్ మేనేజర్లు జ్యోతి స్వరూప, జతిన్ చింత పాల్గొన్నారు. చిత్ర బృంధానికి గ్రామ సర్పంచ్ నవీన్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు ఆకర్ల హరీశ్, లాలోల్ల నవీన్, నాయకులు మురళీ మనోహర్, మాసాయ పోచయ్య, దండ్ల కృష్ణ, కానుకుంట మహేశ్, అంజిరెడ్డి, శివులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాక్ పార్లమెంట్

### మాక్ పార్లమెంట్ నిర్వహించిన ముస్లాపూర్ విద్యార్థులు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్‌లో శనివారం విద్యార్థులచే నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఆకట్టుకునేలా జరిగింది. పాఠశాల ప్రాంగణం పార్లమెంట్ భవనాన్ని తలపించేలా మారిపోయింది. విద్యార్థులే ఎంపీలుగా, మంత్రులుగా, స్పీకర్ గా మారి పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. రాష్ట్రపతిగా మధు శ్రీ, స్పీకర్ గా పూజ శ్రీ, ప్రధానమంత్రిగా చందన, హోమ్ మినిస్టర్ గా ధనలక్ష్మి , ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కార్తీక్,ఐటీ మినిస్టర్ గా వైష్ణవి, ఫైనాన్స్ మినిస్టర్ గా సాత్విక్, ప్రతిపక్ష నాయకులుగా నందిని,రిహానా, ప్రియా, సామాజిక సమస్యలు తదితర అంశాలపై విద్యార్థులు చర్చించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు ముమ్మరం

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** వెల్దుర్తి నుండి మెదక్ వరకు రహదారి పూర్తిగా స్థితులమై ప్రయాణానికి నరకప్రాయంగా మారడంతో గతంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెల్దుర్తి



నుండి శెట్టిపల్లి వరకు 12 కిలోమీటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. రోడ్డు మరమ్మతుల కోసం కలెక్టర్ వినతిపత్రం అందజేశారు. నెల రోజులు గడిచిన అనంతరం ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది రవాణా చేయడమే నరకంగా మారింది. అడుగులోతు గుంతలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ యాక్సిడెంట్లు మరణించిన సంఘటనలు గమనించిన ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి ప్రజల ఇబ్బందులను దృష్టిలో మాజీ మెదక్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైన కనువిప్పు కలిగి వెల్దుర్తి నుండి మెదక్ వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## సిఇసి జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలి

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**ప్రజాపక్షం/మెదక్ :** సర్ ప్రక్రియ,ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమ



వారం మెదక్‌లో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్. అంజనేయులు గౌడ్ పర్యవేక్షణలో నిరసన చేపట్టారు.ఓటర్ల పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, డేటా మార్పులపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగ రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మన్ డి. నరేష్ గౌడ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, నర్సాపూర్ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, దుబ్బాక ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు శివ రామక్రిష్ణ హరిత,మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఫాజిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఇసి ఆధ్వర్యంలోనే ఓట్ చోరీ.. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి



ప్రజాపక్షం/ సిద్దిపేట : చీఫ్ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఓట్ చోరీ జరుగుతుందని గతంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చెప్పిన విషయం ఇప్పుడు నిజం అయ్యిందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అంక్షా రెడ్డి అన్నారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తీరుకు నిరసనగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద సిఈసి దిష్టి బొమ్మను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి దగ్ధం చేశారు. ఈ సందర్బంగా డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ దేశ ద్రోహానికి పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసి ఆయన పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో కరోనా వచ్చినప్పుడు కూడా రాహుల్ గాంధి ముందే హెచ్చరించారని అయిన ప్రధాని పట్టించుకోకుండా చప్పట్లు కొట్టండి అంటు ప్రజలను తప్పు దారి పట్టించి దేశానికి నష్టం చేకూర్చారని మండిపడ్డారు. రెండు నెలల క్రితం రాహుల్ గాంధీ చెప్పినట్లు మోదీ పదవి ఊడడం ఖాయం అన్నారు. ఎలక్షన్ కమిషన్ అంటే ఇండిపెండెంట్ బాడీ అని, రాజ్యాంగం అనుసరించి నిర్వహించాలని కానీ ప్రభుత్వలపై ఆధారపడి కాదన్నారు. ఇప్పటికీ దేశం లో 13 కోట్ల మంది ఓటర్ల పేర్లు తీసేశారని తెలంగాణ లో కూడా ఇదే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశానికి మోదీ ద్రోహం చేస్తున్నారని ప్రజలు ఇది గమనించాలన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామ చేసి అయన పై చెర్యలు తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు.

*** జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో కాంగ్రెస్ నేతల వినతి**

సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు హైమావతికి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి మాట్లాడుతూ ఓట హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై సమగ్ర విచారణ జరిపి పారదర్శకత కాపాడాలని కోరారు. ప్రతి ఓటు విలువైనదని, ఓటు హక్కు పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. జ్ఞానేష్‌కుమార్ సిఈసిగా వైదోలిగేవరకు కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం,ఆర్టీఏ సభ్యుడు సూర్యవర్మ, పిసిసిసభ్యుడు తాడూరి శ్రీనివాస్‌గౌడ్. శంకర్, రవితేజ, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో 27వ తేది అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. ఎస్ఐ మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో గుర్తుతెలియని దొంగలు తాళాలు పగలగొట్టి గర్భగుడిలో ఉన్న స్వామివారి వెండి కవచం, వెండి కిరిటాలు, వెండి శంఖుచక్రాలు, వెండి అభ్యాసము, వెండి మకర తోరణం, వెండి పాదాలు, వెండి పంచపాత్రులు, వెండి శఠగోపం, అమ్మవారి బంగారు పుస్తె చోరికి గురయ్యాయని తెలిపారు. సుమారు వెండి నాలుగు కిలోల వరకు ఉంటుందని, బంగారు పెస్తె అరతులం ఉంటుందని, పంతులు ధనుంజయశర్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రజావాణికి దరఖాస్తులు నిల్

ఎంపిడిఒ శ్రీనివాస్

ప్రజాపక్షం/రేగోడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మండల స్థాయి ప్రజావాణికి ప్రజాస్పందన కరువైంది. ప్రజావాణి పై అవగాహన లోపమా సమస్యలు పరిష్కారం కావని అపోహాను కానీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కి దరఖాస్తులు రాలేదు మండల స్థాయి అధికారులు ప్రజావాణికి హాజరైనప్పటికీ దరఖాస్తులు చేయకపోవడంపై గ్రామాల్లో ప్రజావాణి పై అవగాహన లేదని చర్చించుకుంటున్నారు

## సామూహిక అగ్నిహోత్రం

ప్రజాపక్షం/పాపన్నపేట: పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధ్యాత్మిక చైతన్యం, మానసిక ప్రశాంతతపై అవగాహన కల్పించేందుకు విశ్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కొత్త లింగాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సామూహిక అగ్నిహోత్రం నిర్వహించారు. రాగి పిరమిడ్, ఆవుపేడ బిళ్లలు, నెయ్యి, అక్షింతలతో అగ్నిహోత్రం నిర్వహించే విధానాన్ని నిర్వాహకులు వివరించారు. అనంతరం గ్రామస్తులు సామూహికంగా అగ్నిహోత్రంలో పాల్గొన్నారు. సేంద్రీయ వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి అగ్నిహోత్రంపై అవగాహన కల్పించడమే లక్ష్యమని విశ్వ ఫౌండేషన్ శిక్షణ సమన్వయకర్త, ధర్మ సైనికులు తెలిపారు.

# ఎంబేరు మన్నారు ఆలయ అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/కొమురవెల్లి: కొమురవెల్లి మండలం కిష్టంపేటలోని ఎంబేరు మన్నారు స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి తెలిపారు. సోమవారం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. పాలకమండలి చైర్మన్‌గా జొర్రీగల మల్లారెడ్డితో పాటు సభ్యులుగా పెద్దకుల కనకయ్య, ఆకుల సత్తయ్య, లింగమల్లి వెంకటయ్య, మాదాసు స్వప్న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, కిష్టంపేట నుంచి ఎంబేరు మన్నారు ఆలయం వరకు, కొమురవెల్లి బండ గుట్ట నుంచి ఆలయం వరకు రహదారుల మరమ్మతులకు కృషి చేస్తానన్నారు. దేవస్థాన భూములు ఆక్రమణకు గురైనట్లయితే వాటిని తిరిగి దేవస్థానం ఆధీనంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహదేవుని పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, కిష్టంపేట సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం, నూతన పాలకమండలి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వారం రోజుల్లో పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/ సిద్దిపేట : ప్రజావాణి అర్జీలను వారంలోగా పరిష్కరించి మళ్లీ వచ్చేవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పూర్తి నివేదికతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 120 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి అర్జీని పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజలు వారి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని ఆయా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వారం రోజుల్లోగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకొని తీసుకున్న చర్యల నివేదికను వచ్చే వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అందజేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ పోలీస్‌స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మర్కూక్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు మార్కూక్ ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీ ముందుగా సిబ్బందితో రిపోర్ట్ చేసి , అనంతరం ఎస్ఐ గారు పరేడ్ నిర్వహిస్తే సిపి పరిశీలించారు. అనంతరం సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్స్‌ను, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న కేసులకు సంబంధించిన వాహనాలను తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులు మరియు అన్ని వర్టికల్స్ పనితీరును సిపి క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రశ్మీ పేరుమాళ్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన ఖచ్చితంగా పాటించాలి. గౌరవప్రదంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలి. కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచాలి అని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రతి గ్రామంలో సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెర్లాల నిఘాను పెంచేలా ఎస్ఐ చర్యలు తీసుకోవాలి. నివారణే మేలైన మార్గం అనే సూత్రాన్ని గుర్తుచేస్తూ, సిబ్బంది అంతా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వర్టికల్ ఇన్‌చార్జ్ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో గజ్వేల్ ఏసిపి నరసింహులు, గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు , ఎస్ఐ యూనుస్ అహ్మద్ అలీ , సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాపక్షం/బెజ్జంకి: గుర్తు తెలియని వాహనం ఢీకోని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు తిప్పారపు సురేష్ (45) ఉదయం ఇంటి నుండి తన ద్విచక్ర వాహనం నెం.AP29L7345 హీరో హోండా స్ప్లెండర్ పై గుగ్గిళ్ళ వెళ్ళి రాత్రి బెజ్జంకి క్రాసింగ్ రాజీవ్ రహదారి వద్ద గల గుగ్గిళ్ళ చౌరస్తా సమీపంలో కరీంనగర్ నుండి సిద్దిపేట వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొనదంతో తీవ్ర గాయాలుకాగా వెంటనే 108 అంబులెన్స్ వాహనంలో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సనందించి మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఘటనపై గుర్తు తెలియని వాహన డ్రైవర్ నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైనట్లు మృతుడి భార్య తిప్పారపు రజిత ఇచ్చిన పిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ అనుబంధ సంస్థ కార్యదర్శిగా బుద్ద సత్యం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ఆర్య వైశ్య మహాసభ అనుబంధ సంస్థల రాష్ట్ర కార్యదర్శిగా జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బుద్ద చిన్న సత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్ లోని వైశ్య భవనంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆర్య వైశ్య రాష్ట్ర మహాసభ అధ్యక్షులు లక్ష్మి నారాయణ సత్యంకు నియమాక పత్రం అందజేశారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు , గంప శ్రీనివాస్,రత్నాకర్, సముద్రాల హరినాథ్‌లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు

ప్రజాపక్షం / హుస్నాబాద్ : షహీద్ భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలను అఖిభారత యువజన సమాఖ్యా ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఆనభేరి సింగిరెడ్డి అమరుల భవనంలో మండల కార్యదర్శ రజిత అధక్ష్యతన ఘనంగా నిర్వహించారు. యువజన సమాఖ్యా నాయకులు పాల్గోని భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యక్షురాలు , కార్యదర్శ దొంతరవేని రజిత , జాగీరు సాయిభగత్ లు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో యువతకు స్ఫూర్తిగా పోరాడిన యోధుడని ఆయన ఆశయాలను నేటి యువత ముందు తీసుకు పోవాలని పిలుపునిచ్చారు. దేశానికి కేవలం ఒక్క స్వాతంత్రమే కాకుండ సామాజిక ఆర్థిక న్యాయం అవసరమని అన్నారు.నేడు యువత విద్య ఉద్యోగాలు నిరుద్యోగా ఉపాధి అవకాశాలు లేక సామాజిక అసమానతలను ఎదుర్కొంటుందని గుర్తుచేశారు. యువత దేశ భవిష్యత్తు కు ఆదర్శగా నిలబడుతూ సమస్యల కోసం పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు గొర్ల శ్రీనివాసులు గుగులోతు శ్రీకాంత్‌నాయక్, భానోతు శ్రీనివాస్, సంపత్‌ముధిరాజ్, తదితరులు పాల్గోన్నారు.

## ప్రజలకు నాణ్యమైన మంచి నీరు అందించడమే

### బాల వికాస సంస్థ లక్ష్యం

ప్రజాపక్షం / హుస్నాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుద్ధి చేసిన మంచి నీరు అందించడమే బాల వికాస సంస్థ లక్ష్యం మని అ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి తెలిపారు. సోమవారం హైద్రాబాద్‌లో బాల వికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ జోనల్ సమాఖ్యా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈయన ముఖ్యాతిధిగా పాల్గోని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 1, 600 వందల వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి 70 గ్రామాల వాటర్ ప్లాంట్లు అధ్యక్షులు కమిటి సభ్యులు పాల్గోన్నారని తెలిపారు. నేడు రాష్ట్రంలో పెద మధ్య తరగతి ప్రజలకు మంచి నీరు అందించాలనే గొప్ప సంస్థతో మా సంస్థ వ్యావస్థపక అధ్యక్షురాలు బాలక్క నిర్ణయం తీసుకుని తనకు సహకరిస్తున్న బాల వికాస వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధ జలం అందిస్తున్నట్లు కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంటుక్కు అధ్యక్షులు కమిటి సభ్యులు సంస్థలకు కేవలం ప్రజలు నామ మాత్రపు రుసుముతో మంచి నీరు అందిస్తు నడిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అధ్యక్షులు బాల వికాస సంస్థ మేనేజర్ మధుసుదన్, , డైరెక్టర్లు, సంస్థ అధికారులు పాల్గోన్నట్లు ఆయన తెలిపారు.

